సీసీకుంట మండలం దమగ్నాపూర్‌లో కల్యా ణలక్ష్మి, సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జీఎమ్మార్ శనివారం పంపిణీ చేశారు.
–దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), డిసెంబర్ 14

గ్రూప్–2 పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్

● మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 14: జిల్లాలో ఆదివారం నిర్వ హిం చున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ బీఎన్ఎ స్ఎస్ అమలు ఉంటుందని మహబూ బ్‌నగర్ ఎస్పీ జానకి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 54 పరీక్ష కేంద్రాల్లో 20,584 మంది అభ్యర్థులు డిసెంబర్ 15నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేప థ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 భార తీయ నాగరిక్ సురక్షా సంహిత విధించినట్లు తెలిపారు. గ్రూప్ 2 పరీక్షల సందర్భంగా 15 ఉదయం 6గంటల నుంచి 16సాయంత్రం 6వ రకు నిబం ధనలు అమలులో ఉంటాయన్నారు. పరీక్ష సమయంలో పరిసరాల్లోని ఇంటర్నెట్, జిరాక్స్, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచిం చారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్ష సమయంలో అవాం ఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పోలీసు పెట్రోలింగ్‌ను నియ మించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మాట్లాడుతున్న నారాయణపేట సీఐ శివశంకర్

పకడ్బందీగా పర్యాట్లు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 14 : గ్రూప్–2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ సిక్తాప ట్నాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వ హణకు మొత్తం 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. మొత్తం 3,994మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, అందులో 12మంది దివ్యాంగ అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. 13మంది డిపార్ట్ మెంట్ అధికారులు, 13 మంది చీఫ్ సూపరిం టెండెంట్లు విధుల్లో పాల్గొం టారని, ప్రజావాణి కార్యాలయంలో స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేసినట్లు తెలియ జేశారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందే చేరుకోవాలని, నిబం ధనలు తప్పకుండా పాటించాలన్నారు. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థి పరీక్ష హాల్‌ను విడిచి వెళ్ల డానికి వీలు లేదన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, డిసెంబర్ 14 : గ్రూప్–2 పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఐ శివశంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టే షన్ ఆవరణలో గ్రూప్–2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తులో పాల్గొనే సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పరీక్షా కేంద్రాల వద్ద 60 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీఓఆ కేంద్రాల పరిసరాల్లో ఎవరూ గుంపులుగా ఉండరాదన్నారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లు మూసి ఉంచాలన్నారు. అభ్యర్థులను కేంద్రాల్లోకి పంపేటప్పుడు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మూసా పేట, డిసెంబర్ 14: మండలంలోని జానంపేట అనుబంధ గ్రామ మైన తాళ్లగడ్డకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమేశ్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే ఆల వెంక ట్రేశ్వర్‌రెడ్డి శనివారం వారి నివా సానికి వెళ్లి బాధితుడిని పరామర్శిం చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలా ధ్య క్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, శివరా ములు, సత్తార్, అనిల్‌కుమార్‌రెడ్డి, నాగేశ్, ఆంజ నేయులు పాల్గొన్నారు.

ఎరువుల నమూనాలు సేకరణ

పాల మూరు, డిసెంబర్14: మహబూ బ్‌నగర్ అర్బన్, భూత్పూర్ మండ లాల్లో శనివారం కేంద్ర ప్రభుత్వం, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తెలంగాణ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు ఎరు వు దుకా ణాల్లోని ఎరువుల నమూనాలను సేకరిం చారు. ఈ ప్రక్రియ రెండు టీంలుగా విభజించి మొదటి టీం వ్యవ సాయ అధికారి వెంకటేశ్, రెండో టీం సాంకేతిక సహాయ వ్యవ సాయ సంచాలకులు మాధవి బృందాలతో అర్బన్, భూత్పూర్ మండ లాల్లో ఎరు వు సేకరణ చేప ట్టారు. సేకరించిన నమూనాలను డైరెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఫర్టి లైజర్ క్వాలిటీ కంట్రోల్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఫరీదా బాద్‌కు పంపినట్లు సేకరణ బృందాలు తెలిపాయి. కార్యక్రమంలో అర్బన్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, చంద్రిక, మురళీధర్, మండ లాల వ్యవ సాయ అధికారులు, ఫర్టి లైజర్స్ షాపుల యాజమానులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

పనులను ప్రారంభించిన చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్ల, డిసెంబర్ 14: జడ్చర్లలోని 24వ వార్డులో గిరిజన బాలికల హాస్టల్ నుంచి ప్రధాన రహదారిపైకి డ్రైనేజీ నీళ్లు రావడంతో అక్కడ రోడ్డు పూర్తి దెబ్బతిని గుంతలు ఏర్పడినవి దాంతో వాహన రాక పోకలకు ఇబ్బంది కలగడంతో ఆ వార్డు కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి స్పందించి మరమ్మతులు చేప ట్టారు. ఇందుకు సంబంధించి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత ప్రారంభించారు. గిరిజన గురుకులం నుంచి డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో డ్రైనేజీ నీరంతా రోడ్డుపై వస్తుందని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కాలనీల వాసులు తమతమ డ్రైనేజీ నీటిని రోడ్డుపైకి రాకుండా డ్రైనేజీలకు వెళ్లేలా చూడాలని సూచిం చారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

మక్తల్, డిసెంబర్ 14: కోడి పందెంరాయుళ్లపై మక్తల్ పోలీసులు దాడిచేసి అరెస్టు చేసిన ఘటన మక్తల్ మండలంలోని మంతన్‌గో డ్‌లో చోటుచేసు కున్నది. ఎస్సై భాగ్యల క్ష్మీరెడ్డి కథనం ప్రకారం.. మంతన్ గోడ్‌లో కోడి పందేలు ఆడుతున్నారనే సమా చారం మేరకు శనివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో మక్తల్ పోలీస్‌లు, నారాయణపేట టాస్క్‌ఫోర్స్ బృందం మంతన్‌గోడ్ శివారులోని గైరన్ భూమిలో నలుగురు వ్యక్తులు 8 కోడిపుం జులతో కోడిపందెం ఆడుతుండగా, దాడిచేసి పట్టు కొన్నారు. వీరినుంచి 8కోడి పు ంజులు, 4 సెల్‌ఫోన్లు, 4 బైకులు, రూ.10,390 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మెరుగైన విద్యుతోనే ఉజ్వల భవిష్యత్

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 14: నాణ్య మైన విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవి ష్యత్ ఉంటుందని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాంరెడ్డి గూడెం సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో శనివారం నూతన డైట్ మెనూను ప్రారంభించి మాట్లా డారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ వాణిశ్రీ, తాసీల్దారు సుందరరాజు, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్‌నటరాజ్, సీఐ అప్పయ్య, విద్యార్థినుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనం డ్గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ప్రేమ్‌నగర్ కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను ఆమోదించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం

నారాయ ణపేట, డిసెంబర్ 14 : సమగ్ర శిక్ష ఉద్యో గు న్యాయమైన డిమాండ్లను ఆమోదించి వారిని వెంటనే విధుల్లోకి పంపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంక ట్రా మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యో గు శనివారం కండ్లకు గంతలు కట్టుకొని దీక్షలో నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యో గును విద్యాశా ఖలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టిం చుకోకపోవడం అన్యాయమన్నారు. గత 14 ఏండ్లుగా కనీస వేతనం లేకుండా శ్రమ దోపిడీకి గురిచేయడం, పే స్కేలు అమలు చేయకుండా, చట్టబద్ద ఉద్యోగికి ఇవ్వాల్సిన కనీస సౌకర్యాలు ఇవ్వకుండా బానిసలుగా పని చేయిం చుకోవడం దారుణమన్నారు. వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, సహాయ కార్యదర్శి వెంకటేశ్ దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 14,630 కేసుల పరిష్కారం

● మహబూబ్‌నగర్ కోర్టు ప్రధాన జడ్జి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 14: జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాతీయ లోక్ అదాలత్‌లో 14,630 కేసులు పరిష్కార మైనట్లు మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో ఈ కేసుల పరి ష్కారం కోసం మహబూబ్‌నగర్ కోర్టులో 5 బెంచీలు, జడ్చర్ల కోర్టులో 1 బెంచీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జడ్జి కోర్టులో మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసును నష్టపరి హారం కోసం మహబూబ్‌నగర్ కోర్టులో 5 బెంచీలు, జడ్చర్ల కోర్టులో 1 బెంచీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జడ్జి కోర్టులో మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసును నష్టపరి హారం కోసం కక్షిదారులు దాఖలు చేయగా.. రూ. 35లక్షలకుగాను ప్రతివాది చోళమండలం జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ మధ్య అంగీకారం ప్రకారం రూ. 20 లక్షల రాజీమార్గంలో పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కక్షిదారుల న్యాయవాది గౌరీశంకర్ బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి సంబం ధించిన స్టాండింగ్ కౌన్సిల్ సతీశ్‌కుమార్ కులకర్ణి రూ.20ల క్షు పరిహారాన్ని జిల్లా జడ్జి పాపిరెడ్డి చేతుల మీదుగా కక్షిదారులకు అంద జేశారు. 2018 సంబం ధించిన సివిల్ కేసును ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మహబూ బ్‌నగర్‌కు చెందిన సోదర, సోద రీమ ణులు భూమికి సంబం ధించిన భాగ పరిష్కారం కోసం కేసును దాఖలు చేయగా.. లోక్ అదాలత్ సభ్యులు ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చి పరిష్కరిం చారు. కార్యక్రమంలో ఫ్యామిటీ కోర్టు మూడో అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి, పోక్సో కోర్టు జడ్జి రాజరాజేశ్వరి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఇందిర, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక, జూనియర్ సివిల్ జడ్జి మమ తారెడ్డి, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నిహారిక జుట్టూర్, 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భావన, సబ్ డివిజినల్ పోలీసు అధికారి వెంక ట్రేశ్వర్లు, డీఎస్పీ రమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జడ్చర్ల, డిసెంబర్ 14: కక్షిదారులు లోక్ అదాల త్‌ను సద్విని యోగం చేసుకోవాలని జడ్చర్ల కోర్టు అదనపు న్యాయమూర్తి ముద్దాసిర్ అన్నారు. శనివారం జడ్చర్ల కోర్టు ఆవర ణలో మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. శనివారం లోక్ అదాలత్ ద్వారా మొత్తం 101 కేసులు పరిష్కార మైనట్లు పేర్కొన్నారు. దాదాపు రూ.2,45,000 జరిమానాల ద్వారా వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో యాదిరెడ్డి, రాములు, మాలిక్, ఇష్తేక్ రోద్దీన్, విశ్వే శ్వర్, శ్రీనివా స్గౌడ్, తిరుపతి, పాండు, కోర్టు సిబ్బంది దేవా తదితరులు ఉన్నారు.

టీజీవో సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

● అధ్యక్ష, కార్యదర్శులుగా విజయ్‌కుమార్, వరప్రసాద్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 14: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ (టీజీవో) మహబూ బ్‌నగర్ జిల్లా నూతన అధ్య క్షు డిగా విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా వరప్రసాద్ ఎన్నిక య్యారు. శనివారం కలెక్ట రే ట్‌లో ఎన్నికల అధికారి, టీజీవో సెంట్రల్ అసోసి యేషన్ మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలానగర్ మండలం సబ్ రిజిస్ట్రార్ సహదేవ్ అధ్య క్షతన ఈ ఎన్నికలు నిర్వ హించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా జిల్లా అసోసియేట్ అధ్య క్షుడిగా రవీందర్, వైస్ ప్రెసిడెంట్–1గా శ్రీనుగౌడ్, వైస్ ప్రెసిడెంట్–2గా రాంపాల్, వైస్ ప్రెసిడెంట్–3గా సంధ్య, సంయుక్త కార్యదర్శులుగా మురళీధర్, నరేశ్‌కుమార్, స్వాతి, కోశా ధికారిగా టైటస్‌పాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగా ధర్, ప్రచార కార్యదర్శిగా జగదీశ్‌కుమార్, ఆఫీస్ సెక్రటరీగా జగన్మో హన్‌రెడ్డి, కల్చరల్ సెక్రట రీగా వీరారెడ్డి, స్పోర్ట్స్, గేమ్స్ సెక్రటరీగా కరణంరాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసులు, నాగరాజు, మహ్మద్ ఇమ్రాన్, చంద్రకళ ఎన్నిక కాగా.. ఉపా ధ్య క్షులుగా యాదగిరి, శివరాజ్, బైకని బాలు యాబ్, సంయుక్త కార్యదర్శులుగా విజయ్‌కుమార్, జాకీర్‌అహ్మద్ తదితరులు ఏకగీవ్రంగా ఎన్నిక య్యారు.

ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి

టీజీవో సెంట్రల్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉద్యో గు హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మాచర్ల రామకృష్ణాగౌడ్ మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం 2024–2025 నుంచి 2026–2027 వరకు మూడేళ్ల కాలపరి మితితో మరోదఫా ఎన్నికలు నిర్వహించే వరకు కొన సాగుతుందన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు శ్యామ్, కోశా ధికారి ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్‌మో హన్‌రావు, సంయుక్త కార్యదర్శి పర మేశ్వర్‌రెడ్డి, మహిళా రిప్రజెంటేటివ్ దీపారెడ్డి, ఈసీ మెంబర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎన్నికల అధికారి సహదేవ్

పౌష్టికా హారం అందిం చాలనే కామన్ మెనూ

● కలెక్టర్ విజయేందిరబోయి

జడ్చర్ల, డిసెంబర్ 14: రాష్ట్రంలోని గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, కేజీబీవీల్లో విద్యార్థులకు పౌష్టికా హారం అందించి వారి ఆరోగ్యాలు బాగుం డాలనే రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచడంతో పాటు అన్ని హాస్ట ళ్లలో కామన్ మెనూను ప్రారం భించినట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వ హించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పెంచిన డైట్ చార్జీలు, కామన్ మెనూ ప్రారంభించారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన నృత్యప్రదర్శనలు, చదువు ప్రాముఖ్యతపై స్కిట్, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పన, సూపర్ వైజర్ జోజప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు జ్యోతి, చైతన్య తదితరులు ఉన్నారు.

కొత్త మెనూను అమలు చేయాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 14 : నూతన మెనూ, డైట్ చార్జీలను తప్పనిసరిగ్గా అమలు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశిం చారు. శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి నూతన మెనూను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్ మహేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ యామిని పాల్గొన్నారు. అదేవి ధంగా ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి నూతన మెనూ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మైనార్టీ గురుకుల పాఠశాలలో జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మీ మెనూ కార్యక్రమాన్ని ప్రారం భిం చారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మహబూబ్‌గనర్, నారాయణపేట కలెక్టర్లు

రైలు నుంచి పడి వ్యక్తికి గాయాలు

దేవరకద్ర, డిసెంబర్ 14: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం రైలు నుంచి పడి ఓ వ్యక్తికి గాయాలైన ఘటన చోట్టుచేసుకున్నట్లు రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి పడిపోవడంతో స్థానికుల సచారం మేరకు ఘటనా స్థలంలో పడిఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించగా.. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరు గైన వైద్యం కోసం హైదరాబా డ్‌లోని ఉస్మానియాకు తీసు క్వెళ్లినట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీస్‌స్టే షన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మహ్మదాబాద్, డిసెంబర్ 14: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మహ్మదా బాద్‌మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కాశీమయాన్(42) గత నెల 10వ తేదీన ఇంటి బయట నిద్రిస్తుండగా కుక్క కరవడంతో స్థానిక దవా ఖానలో చికిత్స పొందాడు. రెండు రోజులుగా పిచ్చి పిచ్చగా ప్రవర్తించడంతో మెరు గైన వైద్యం కోసం హైదరా బాద్ గాంధీ దవా ఖానకు తరలించగా చికిత్స పొందుతూ.. శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి వరుసకు కొడుకైన ప్రతాప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొల్లూరులో పట్టపగలే చోరీ

నవాబ్‌పేట, డిసెంబర్14: మండలంలోని కొల్లూరులో శనివారం పట్టపగలే చోరీ చోటుచేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం ప్రకారం.. కొల్లూరుకు చెందిన నాయిని యాదమ్మ శనివారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉండగా.. ఇద్దరు దుండ గులు ముసు గులు ధరిం చుకొచ్చి చోరీకి పాల్పడ్డారు. యాదమ్మ ఇంట్లో ఉండగా.. ఇద్దరు వ్యక్తులు చొరబడి ఇంట్లోని బీరువాను బద్దలు కొట్టి అందులో ఉన్న రూ. 80వేల నగ దుతోపాటు యాదమ్మ మెడలో ఉన్న నల్ల పుస్తెల తాడును లాక్కెళ్లారు. వారి వెంట తెచ్చుకున్న రాడ్డుతో యాదమ్మపై దాడిచేసి బంగారం అపహరించుకుపో యినట్లు తెలిపారు. ఘటనపై బాధితురాలు యాదమ్మ కుమారుడు జగదీశ్వర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No.297 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
R.Umapathi and Others ...OPPONENTS
NOTICE
3. Khasim Ali S/o Mogulam, Aged: 39 years, Occ:Secondary Grade Teacher, O/o M.P. Uppar Primary School, at Aminpur (V),Utkur (M),Narayanapet (D). ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **28-12-2024** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

బహిరంగ ప్రకటన
నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Laxmi W/o Parashuramudu, age 36 years, Occ: Business, R/o H.No.4-42/1, Gattu Village & Mandal, Jogulamba Gadwal Dist., **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Old Dilapidated house converted into open plot bearing house No.11-56C, admeasuring 155.55 Sq.Yrds., PTI No.1259, situated at Gattu Village, Gattu Mandal, Jogulamba Gadwala Dist., Which is bounded as under: **East:** Open place, **West:** House of Venkatamma, **North:** Way & remaining place, **South:** Open place of Mala Ranganna.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

BEFORE THE SOLI ARBITRATER/ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No.266 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
K.Swamy and Others ...OPPONENTS
NOTICE
1. K.Swamy S/o K.Yerranna , Aged: 35 years, Occ: Secondary Grade Teacher, O/o Upper Primary School at Shaikpally (V), Hanwada (M) Mahabubnagar. ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **28-12-2024** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No.265 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
R.Bhaskar Naik and Others ...OPPONENTS
NOTICE
1. R.Bhaskar Naik S/o R.Mangya Naik, Aged: 29 Years, Occ: Pro Thirumala Travels, R/o H.No. 2-120, Budagani Thanda (V), Narva (M), Narayanapet (D).
5. R. Mangya Naik S/o R.Hanman Naik, Aged: yrs.Occ:Business, R/o H.No. 2-120, Budagani Thanda (V),Narva (M), Narayanapet (D). ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **28-12-2024** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5,